# బతుకమ్మ

17 మార్చి 2024


## లోపలి కమ్మల్లో..

### కవర్ స్టోరీ




**సుజలాం... సుఫలం!**

ఈ ఏడాది నీటి దినోత్సవం నేపథ్యంలో ఐక్యరాజ్య సమితి 'వాటర్ ఫర్ పీస్' (శాంతి కోసం నీరు) పిలుపుచ్చిన సందర్భంగా.. జల సంక్షోభాన్ని రుచి చూసిన, జయించిన కొన్ని దేశాల కథలు.. సుజల సాధనను సఫలం చేసే పాఠాలు.

8




5 అమ్మ ఆశీర్వాదం.. బ్రిటిష్ పురస్కారం!

7 నయా మాల్

16 కథ..

24 జాయ సేనాపతి..

13 కార్వాన్ కబుర్లు






ఆత్మీయ వాక్యం

## మా రోజుల్లో చదువులు




మా గ్రామం తలకొండ పల్లి. వెయ్యి పైచిలుకు జనాభా ఉండేది. ఇప్పుడు రెండున్నర వేల పైమాటే. తలకొండపల్లి మహబూబు నగరు జిల్లా కలువకుర్తి తాలూకాలో చేరినది. ఈ శతాబ్దపు మొదటి దశాబ్దంలో మా గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఏదీలేదు. మా నాయనగారు నాకు, మా తమ్ముడు రామ చంద్రరావుకు విద్యాభ్యాసం కోసం ఒక బడిపంతులును నియమించారు. ఆరంభంలో లక్ష్మారాజు మా బడి పంతులు. వారి తర్వాత మహ్మదు హుసేన్ వచ్చారు. తెలుగులో ఉన్న గొలుసువ్రాత జాబులు, ఆంధ్రమహా భాగవతం చదవటం, పెద్ద ఎరుసులు (లెక్కలు/ గుణ కారాలు) చేయటం, బాగా పొంకంగా వ్రాయటం వస్తే తెలుగు మాధ్యమిక విద్య పూర్తి చేసినట్టు భావించేవారు. మా తెలుగు చదువు కూడా ఇంతవరకే సాగేది. గ్రామం లోని మరికొందరు పిల్లలు మాతోపాటు చదివేవారు. మేము ఉదయం సుమారు నాలుగున్నర గంటల వరకు బడికి వెళ్లేది. భూపాలాలు మొదలగు ప్రార్థనలతో ఆరం భమై కా గుణింతంతో ఉదయం పాఠాలు ముగించుకొని ఎనిమిది గంటలకంతా ఇళ్లకు చేరేవాళ్లం. ఆ కాలంలో టీ, కాఫీలు పుచ్చుకొనేవారుకారు. రాత్రిపూట మిగిలిన అన్నం, ఇంత ఊరగాయ, మజ్జిగ కలుపుకొని తినేవాళ్లం. మళ్లీ పది గంటల లోపల బడికి వెళ్లి మధ్యాహ్నం వరకు చిన్న యెరుసులు, పెద్ద యెరుసులు కంఠతా పట్టేవాళ్లం. భోజనానంతరం రాత్రి ఎనిమిది గంటల వరకు పాఠాలు జరిగేవి. అష్టమినాడు ఒక పూటే బడి. పౌర్ణమి, అమావా స్యలకు పూర్తి సెలవులు ఉండేవి. ఇప్పటిలా కాదు, ఆ కాలంలో పంతుళ్లంటే విద్యార్థులంతా గజగజ వణికే వారు. సరిగా చదువకపోయినా, క్రమశిక్షణకు విరుద్ధంగా నడచినా 'కుర్చీ' కూర్చుండబెట్టడం మామూలు. పంతులు వద్ద 'తవుకు' అని ఒక పొడవు కొరడా లాంటిది ఉండేది. దారి తప్పిన విద్యార్థులకు ఆ 'తవుకు'తో దెబ్బలు పడేవి. అన్నిటికి మించిన శిక్ష 'కోదండం'. పాఠశాల కప్పుకు ఒక తాడు కట్టబడి ఉండేది. తప్పుచేసిన విద్యార్థికి 'కోదండం' విధించేవారు. విద్యార్థి ఆ తాడు పట్టుకుని వేలాడాలి. ఉపాధ్యాయుడు ఏ శిక్ష విధించినా తల్లిదండ్రులు నిరోధించే వారుకాదు. విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవించేవారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రేమించేవారు.

**■ మందుముల నరసింగరావు**
**ఆత్మకథ '50 సంవత్సరాల హైదరాబాదు' నుంచి**


ఈ సంచికపై మీ అభిప్రాయాలను మాకు తెలియజేయండి.

పోస్టు ద్వారా
**బతుకమ్మ, నమస్తే తెలంగాణ, 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.**

ఈ-మెయిల్ : sunmag@ntnews.com